



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం






సంపుటి : 3 | సంచిక : 327 | జులై 25 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# దేశంలో అల్లర్లకు విదేశీ కుట్ర..!

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



- విదేశాల నుండి డబ్బులు, ఆందోళనలకు భోజనాలు సరఫరా
- కాక్రోచ్ జనతా పార్టీ వెనక నక్సలైట్లు, అసాంఘిక శక్తులు
- టీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రూప్ 1, ఇంటర్ ప్రశ్నాపత్రాల లీకేజీలు
- 27 మంది ఆత్మహత్యలు చేసుకుంటే కేటీఆర్ ఎందుకు మాట్లాడలేదు..?
- రాహుల్ పార్లమెంటులో మాట్లాడకుండా మోడీ ఇంటి ముందు ఎందుకు ఆందోళన..?
- రేవంత్ రెడ్డి - కేటీఆర్ ల డ్రామా..
- ఢిల్లీలో ఆమ్ ఆద్మీ కాంగ్రెస్ కలిసి ఆడుతున్న డ్రామా..





## షాద్ నగర్ లో రంగారెడ్డి జిల్లా కార్యకర్తల సమావేశం

**మన దునియా,రంగారెడ్డి,జిల్లా షాద్ నగర్:జులై 24**

భారతదేశంలో అల్లర్ల కోసం విదేశీ కుట్రలు కొనసాగుతున్నాయని వీటిని చూస్తూ ఊరుకోమని దేశభక్తులుగా యువత తిప్పికొట్టేందుకు ఉద్యమించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఏబి కాంప్లెక్స్ లో జిల్లా అధ్యక్షలు రాంభూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారావు ముఖ్య అతిథిగా హాజరయ్యా. అదేవిధంగా జిల్లా ఇంచార్జ్ రఘునాథ్ మాజీ జిల్లా అదక్షలు బొక్క నర్సింహ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కేఎస్ రత్నం, మాజీ ఎంపీ బూర నర్సింహ గౌడ్, తోకల శ్రీనివాస రెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్ కొప్పు భాషా, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, అర్జున్ రెడ్డి, శ్రీధర్, దేపల్లి అశోక్ గౌడ్, నర్సింహ గౌడ్, వెంకటేష్ గుప్తా, మల్లారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశ ఉద్దేశించి రామచంద్రరావు మాట్లాడుతూ.. దేశంలో విధ్వంసం అల్లర్లు చేయడానికి విదేశీ కుట్టడం జరుగుతున్నాయని ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనల వెనుక విదేశీ కుట్ర ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. నీట్ ప్రశ్న పత్రాల లీకేజీలో కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఉన్న సమయంలో అనేక పేపర్ లీకేజీలు జరిగాయని, అప్పుడు ఎవరైనా రాజీనామా చేశారా? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. పేపర్ లీకేజీ అంశంతో కావాలనే దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని రాహుల్ గాంధీ చూస్తున్నారన్నారు. జంతర్ మంతర్ నిరసనకు హైదరాబాద్ నుంచి బిర్యానీ పోతే ఇబ్బందేంలేదని, కానీ విదేశాల నుంచి కూడా భోజనాలు వస్తున్నాయని

(మిగతా 2వ పేజీలో..)

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ: రాహుల్ గాంధీ

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు నీట్‌పై చర్చ ఉండదన్న రాహుల్
- నీట్ వివాదంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సభలో తన మైక్‌ను లాగేసుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపణ
- విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని విపక్షాల డిమాండ్
- మంత్రి రాజీనామా డిమాండ్‌తో పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్టంభన

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు లోక్‌సభలో ఎలాంటి చర్చకూ ఒప్పుకునేది లేదని విపక్ష నేత (ఎల్‌ఓపీ) రాహుల్ గాంధీ శుక్రవారం స్పష్టం చేశారు.

(మిగతా 2వ పేజీలో..)



## జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ నిరసనలో పాల్గొననున్న మమతా బెనర్జీ

- జూలై 27న ఢిల్లీలో జరిగే నిరసనలో పాల్గొననున్న బెంగాల్ మాజీ సీఎం
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలోని యువత ఉద్యమానికి మద్దతు
- లోక్‌సభలో టీఎంసీ డిప్యూటీ లీడర్‌గా సౌగతా రాయ్ నియామకం



తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జాతీయ రాజకీయాల్లో మరోసారి కీలక పాత్ర

(మిగతా 2వ పేజీలో..)

## డ్రగ్స్ నిరోధానికి కఠిన నిబంధనలు తీసుకురావాలి: సీఎం రేవంత్ ఆదేశం

**మన దునియా,హైదరాబాద్: జులై 24**

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను

(మిగతా 2వ పేజీలో..)



## కొమురవెల్లి భక్తులకు గుడ్‌న్యూస్.. మల్లన్న దర్శనం ఇక మరింత సులభం..!

**మన దునియా,కొమురవెల్లి:జులై 24**

తెలంగాణలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు శుభవార్త. కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి జూలై 26న అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. కొమురవెల్లి మల్లన్న ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం, మనోహరాబాద్–సిద్దిపేట కొత్త రైల్వే మార్గంలో (మనోహరాబాద్–కొత్తపల్లి రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా) ఈ నూతన రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. సుమారు రూ.6 కోట్ల

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## సర్కారీ స్కూళ్ల బ్రేక్‌ఫాస్ట్ స్కీంకు రూ.22 కోట్లకు పైగా విరాళాలు!

**మన దునియా,హైదరాబాద్:జులై 24**



తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల కోసం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ స్కీంకు భారీగా విరాళాలు అందాయి. అరబిందో ఫార్మా రూ.10 కోట్లు, దివీస్ లేబొరేటరీస్ రూ.12.18 కోట్ల జూ= నిధులను అందించాయి. మొత్తం రూ.22.18 కోట్లతో ఈ పథకానికి అదనపు చేయూత లభించింది. హరే కృష్ణ మూవ్‌మెంట్ ద్వారా విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్లకు రైతుల నుంచే నేరుగా కొనుగోళ్లపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు.

## డ్రగ్స్ నిరోధానికి కఠిన నిబంధనలు తీసుకురావాలి: సీఎం రేవంత్ ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.


## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిని పదవి నుంచి తొలగించాకే తదుపరి సంభాషణ ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు.విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ వాయిదా పడిన కాసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతకుముందు, పేపర్ లీకేజీల అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభలో ప్రకటించారు. పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు తెస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీ చర్చకు సహకరించాలని రిజిజు కోరారు.అనంతరం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, తన మైక్‌ను లాగేసుకున్నారని ఆరోపించారు. విద్యార్థుల తరఫున విపక్షాలు మూడు ప్రధాన డిమాండ్లు చేస్తున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అవి:

1. "అవినీతిపరుడైన" విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.
2. నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి చేసి, కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.
3. విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలి.

"ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించే వరకు మేం ఎలాంటి చర్చలు జరపబోం," అని రాహుల్ దృఢంగా చెప్పారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి నీట్-యూజీ పరీక్ష పత్రాల లీకేజీ అంశం పార్లమెంటును కుదిపేస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెచ్చామని చెబుతున్నప్పటికీ, మంత్రి రాజీనామా చేయాల్సిందేనని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ వివాదంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.



# కొమురవెల్లి భక్తులకు గుడ్‌న్యూస్.. మల్లన్న దర్శనం ఇక మరింత సులభం..!

(మొదటి పేజీ తరువాయి)

వ్యయంతో నిర్మించిన ఈ స్టేషన్‌లో హై లెవెల్ ప్లాట్‌ఫారమ్, ప్లాట్‌ఫారమ్ షెల్టర్, ప్రయాణికుల వేచి ఉండే గది, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, ఇతర ప్రాథమిక వసతులను కల్పించారు. భక్తులు, ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేలా ఆధునిక ప్రమాణాలతో స్టేషన్‌ను అభివృద్ధి చేశారు.ప్రస్తుతం సికింద్రాబాద్-సిద్దిపేట మధ్య నాలుగు డెమూ రైళ్లు నడుస్తుండగా, వాటికి కొమురవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్‌లో అదనపు స్టాపేజీ కల్పించారు. ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులతో కలిసి సిద్దిపేట-సికింద్రాబాద్ డెమూ రైలు నంబర్ 77654ను కొమురవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్ నుంచి జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైలు సేవలు హైదరాబాద్ మహానగరంతో ప్రాంతీయ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇతర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులకు కూడా ప్రయోజనం చేకూర్చనున్నాయి.ప్రతి సంవత్సరం మల్లన్న బ్రహ్మోత్సవాలు, జాతరల సందర్భంగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు కొమురవెల్లికి తరలివస్తుంటారు. ఇప్పటి వరకు రోడ్డు మార్గంపైనే ఆధారపడాల్సి వచ్చిన భక్తులకు రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణం మరింత సులభం కానుంది. ప్రయాణ సమయం, ఖర్చు తగ్గడంతో పాటు భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం లభించనుంది.

# జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ నిరసనలో పాల్గొననున్న మమతా బెనర్జీ

(మొదటి పేజీ తరువాయి)

పోషించేందుకు సిద్ధమవుతున్నారు. పోటీ పరీక్షల్లో సంస్కరణలు కోరుతూ యువత చేపట్టిన ఉద్యమానికి ఆమె తన మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా, జూలై 27న ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొంటానని శుక్రవారం వెల్లడించారు.ఇదే సమయంలో, లోక్‌సభలో టీఎంసీ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడిగా సీనియర్ నేత సౌగతా రాయ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. బీర్భూమ్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన నటి, రాజకీయ నాయకురాలు శతాబ్ది రాయ్ స్థానంలో సౌగతా రాయ్ బాధ్యతలు చేపట్టనున్నారు.ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో, ఆ పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు త్రిపుర కేంద్రంగా పనిచేసే 'నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో చేరారు. వారిలో శతాబ్ది రాయ్ కూడా ఉన్నారు.మూడు రోజుల క్రితం కోల్‌కతాలో జరిగిన తృణమూల్ కాంగ్రెస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగించారు. తాను త్వరలో కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలో పాల్గొంటానని ఆ సందర్భంగా వెల్లడించారు. తాజాగా, ఆ నిరసనలో పాల్గొనే తేదీని ఆమె ఖరారు చేశారు. తన ఢిల్లీ పర్యటనలో మమతా బెనర్జీ కేవలం సీజేపీ నేతృత్వంలోని ఉద్యమంలో పాల్గొనడానికే పరిమితమవుతారా లేక వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులతో, ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వంతో సమావేశాలు నిర్వహిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

# దేశంలో అల్లర్లకు విదేశీ కుట్ర..!

(మొదటి పేజీ తరువాయి)

అందులో ఏముస్తుందో అందరికీ తెలుసన్నారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ మాట్లాడకుండా మోడీ ఇంటి ముందు చేతకాక ఆందోళన చేస్తున్నారని విమర్శించారు.

**వెనుక ఎవరున్నారో తెలుసు..**

కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం పక్కదారి పట్టడమేంటని, అసలు దానికి దారే లేదని ఎద్దేవాచేశారు. ఉద్యమాన్ని ఎవరు పక్కదారి పట్టిస్తున్నారనేది కెమెరాలు చూస్తే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. కక్రోచ్ జనతా పార్టీ పేరిట చలో పార్లమెంట్ వెనుక ఎవరున్నారో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, సుప్రీంకోర్టు సీజేఐ చేసిన కామెంట్స్ నచ్చక సీజేఐని అవమానపరచడానికి ఒక వ్యక్తి కాక్రోచ్ జనతా పార్టీ అని పెట్టాడని రాంచందర్ రావు గుర్తుచేశారు. కాక్రోచ్ పార్టీలో సినిమా వాళ్లు, ఆటగాళ్లు, నక్సలైట్లు కలవడమంటే, దేశంలో అల్లకల్లోలాలు సృష్టించడమే కొందరు లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. హైదరాబాద్ లో జరిగిన కాక్రోచ్ పార్టీ సమావేశానికి కూడా నక్సలైట్ హాజరయ్యారని ఆయన ప్రధానంగా ఆరోపించారు.

**రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఒక్కటే..**

సీఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరు ఒకటేనని వీరిద్దరూ కలిసి రాష్ట్రంలో రాజకీయ గ్రామాలు వాడుతున్నారని రామచంద్రారావు విమర్శలు వ్యక్తం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రూప్ 1, ఇంటర్ పరీక్ష పత్రాలు లీక్ అయ్యాయని దాదాపు 27 మంది ఆత్మహత్యలు రాష్ట్రంలో చేసుకున్నారని దీనిపై కేటీఆర్ ఎందుకు సంజాయిషీ ఇవ్వలేదని రాజీనామాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ ఒకటి ఎంఐఎంకు మద్దతు చేశారని గుర్తు చేశారు. దేశంలో ఏదైనా జరిగితే రేవంత్ రెడ్డి కేటీఆర్ ఇద్దరు ఒక్కటే ఆందోళనలకు దిగుతారని అలాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని ఉదాహరణకు రైతు చట్టాల వ్యవహారం అని గుర్తు చేశారు. ప్రధాని మోడీని బద్నాం చేసేందుకు వీరిద్దరూ కలిసి ఆడుతున్న డ్రామా రాష్ట్రంలో అందరికీ తెలుసన్నారు. యువత విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ బిఆర్ఎస్ ఆటలాడుకుంటుందని ఆరోపించారు. కాక్రోచ్ జనతా పార్టీ కాంగ్రెస్ ఒకటి దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నారని ఆరోపించారు.

**దమ్ముంటే విద్యార్థులను ఆదుకో..**

ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల కోసం ఫీజుల బకాయి.. బిజెపి లడాయి పోస్టర్ ను రంగారెడ్డి జిల్లా కార్యకర్తల సమావేశం సందర్భంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖను తన వద్దనే పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీలలో ఖాళీల భర్తీ మాట ఏమిటని అదేవిధంగా 1000 కోట్లు కేటాయిస్తున్న సీఎం ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. ఉద్యమాలు ఉవ్వెత్తున చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.

**జిల్లాలో బిజెపికే అన్ని సీట్లు..**

తమకున్న సర్వేల ప్రకారం వచ్చే ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో బిజెపి క్లీన్ స్విప్ట్ చేయబోతుందని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు ప్రకటించారు. బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సమావేశాలు సభలు నిర్వహించుకుంటే ఏమి రాదని ఉద్యమాల ద్వారా రోడ్డుపైకి రావాలని రామచంద్రారావు బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు బిజెపి వ్యవసం చేసుకోబోతుందని అన్నారు. తెలంగాణ వచ్చాక రెండుసార్లు టిఆర్ఎస్ కు మరోసారి కాంగ్రెస్ కు ప్రజలు అవకాశం ఇచ్చారని వీరి పాలనతో ప్రజలు విసిగిపోయారని అందరి గుండెల్లో బిజెపి ఇప్పుడు ఉందని అందుకే ప్రజల సమస్యలపై కార్యకర్తలు లడాయికి సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కక్కునురి వెంకటేష్ గుప్తా, వంశీకృష్ణ, మురళి, మహిళా కార్యకర్తలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు..

# బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో ఉద్యోగాలు!

**మన దునియా,హైదరాబాద్:జులై 24**



రైల్వే రంగంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తు న్న నిరుద్యోగులకు నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ శుభవార్త తెలిపింది. దేశవ్యాప్తంగా చేపడుతున్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులకు సంబంధించి వివిధ విభాగాల్లో టెక్నీషియ న్ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తుంది...ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ పూర్తి చేసి ఉండాలి. ఫిట్టర్, మెకానిక్, డ్రాఫ్ట్స్ మ్యాన్, సర్వేయర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, ప్లంబర్, పెయింటర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్, మెషినిస్ట్, టర్నర్ తదితర ట్రేడ్లలో ఐటీఐ చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే సివిల్, ఎలక్ట్రికల్, మెకాని కల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్‌స్ట్రు మెంటేషన్ వంటి బ్రాంచ్‌లలో ఇంజినీరింగ్ డిప్లొమా పూర్తి చేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు 2026 జూన్ 30 నాటికి కనీసం రెండేళ్ల ఉద్యోగ అనుభవం తప్పనిసరిగా ఉండాలి. అభ్యర్థుల వయస్సు 35 సంవత్సరాలకు మించకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ తదితర రిజర్వేషన్ వర్గాలకు గరిష్ఠ వయోపరిమితి లో సడలింపులు ఉంటాయి.ఈ అర్హతలు కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు ,05 -2026 వరకు దరఖాస్తు చేసుకోవ చ్చు. దరఖాస్తు ఫీజు కింద యూఆర్ / ఈడబ్ల్యూఎస్ / ఓబీసీ అభ్యర్థులు రూ.400 తప్పని సరిగా చెల్లించాలి. ఎస్సీ / ఎస్టీ / మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. అయితే బీఈ/బీటెక్ వంటి ఉన్నత విద్యార్హతలు మాత్రమే ఉండి, ఐటీఐ లేదా డిప్లొమా అర్హత లేని వారు దరఖాస్తుకు అనర్హులు. బోధన, ఫ్యాకల్టీ, అప్రెంటిస్ షిప్, పార్ట్‌నర్‌షిప్, ఫ్రీలాన్సింగ్ అనుభవాలను ఉద్యోగ అనుభవ ఉన్నా పరిగణించరు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ధ్రువపత్రాల పరిశీల న, ఇంటర్వ్యూ, వైద్య పరీక్ష ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.సీబీటీలో అర్హత సాధించిన అభ్యర్థు లను ఇంటర్వ్యూకు పిలుస్తారు. అనంత రం డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఫిట్‌నెస్ పరీక్షల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. సీబీటీ తేదీలు, ఇతర వివరాలను అభ్యర్థు ల ఈమెయిల్‌కు పంపిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.35,000 నుంచి రూ.1,10,000 వరకు వేతనంగా అందించనున్నారు. అదనంగా ఐడీఏ, హెచ్ఆర్ఏ, పెర్క్స్, వైద్య సదుపాయా లు, ఈపీఎఫ్, గ్రాట్యుటీతో పాటు ఇతర ప్రయోజనాలు కూడా లభిస్తాయి. అలాగే ఎంపికైన అభ్యర్థులను దేశ వ్యాప్తంగా ఎక్కడైనా నియమించే అవకాశం ఉంటుంది. నియామకం అనంతరం ఒక సంవత్సరం ప్రొబేషన్ కాలం ఉంటుంది.

# కవ్వాల్ దళితవాడ అభివృద్ధికి ఆమడ దూరం

**ఇందిరమ్మ ఇళ్లు అందక దళితుల అవస్థలు సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక బురదమయంగా మారిన దళితవాడ**

**దళితుల పట్ల వివక్షను విడనాడాలి: ఏ ఐ ఏ డబ్ల్యు యు రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;జూలై 24:**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలోని దళిత కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏ డబ్ల్యూ యు) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఐ ఏ డబ్ల్యు యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం కవ్వాల్ గ్రామంలోని దళితవాడను సందర్శించి, అక్కడి సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హత కలిగిన అనేకమంది దళితులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, మొదటి విడతలో ఇళ్లు మంజూరు కాలేదని తెలిపారు. పాత ఇళ్లను కూల్చివేసి ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తూ కొందరు కవర్లు కప్పుకొని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద దళితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల అనేక కుటుంబాలు పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు, తాత్కాలిక గుడిసెల్లో దుర్భర జీవితం గడుపుతున్నాయని అన్నారు.రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన నిరుపేద దళితులందరికీ వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితవాడలో సీసీ రోడ్లు లేక రహదారులు బురదమయంగా మారాయని, డ్రైనేజీ కాలువలు ఉన్నప్పటికీ వాటిని శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు నిలిచిపోతోందని తెలిపారు. విద్యుత్ స్తంభాలు కూడా సరిపడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు.దళితుల పట్ల వివక్షను విడనాడి, దళిత కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కరికారపు అశోక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండగొర్ల లింగన్న, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, దాసన్న రాజన్న, అంబటి కాంతయ్య, కురుమ శంకరయ్య, గోపాల ఆశయ్య, గోపాల రమేష్, మామిడి వెంకటరాజ్యం, అల్లాటి రాజన్న, కాలువ చంద్రయ్య, సత్తవ్వ, భూమవ్వ, హసీనా తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి

**నీట్ పేపర్ లీకేజీపై సీపీఎం రాస్తారోకో**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జన్నారం;జూలై 24:**

నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ సీపీఎం జన్నారం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జన్నారం బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. నల్లగుడ్డలు ధరించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినూత్న నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీతో దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.పేపర్ లీకేజీ వ్యవహారంతో తీవ్ర మనస్తాపానికి గురై సుమారు 20 నుంచి 30 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఈ విషాదకర మరణాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.అనంతరం సీపీఎం ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ.. లడఖ్‌లో నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ ఉద్యమానికి తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కనకారపు అశోక్, జన్నారం మండల కార్యదర్శి కొండగొర్ల లింగన్న, కె. బుచ్చన్న, మండల కమిటీ సభ్యులు జయమ్మ, అంబటి లక్ష్మణ్, దాసర్ల రాజన్న, పోతు విజయ, జి. రాజన్న, చంద్రమౌళి, ప్రమీల, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో పోలీసుల భారీ బందోబస్తు!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:జులై 24**



నీట్ పేపర్ లీకేజ్ కి వ్యతిరేకంగా ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసు లు లాఠీచార్జి చేయ టాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తం గా విద్యాసంస్థల బంద్ చేపట్టాయి, వామపక్ష విద్యార్థి సంఘాలతో కలిసి ఈ బంద్ చేపట్టినట్లు స్పష్టం చేశాయి.దీనిలో భాగంగా విద్యాసంస్థల బంద్ పిలుపునిచ్చిన వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు. విద్యాసంస్థల బంధు పిలుపుతో నగరంలో భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసులు.నగరంలోని ప్రధాన కూడళ్ళు, కళాశాలల ముందు పోలీసులు భారీగా మోహరించారు.ప్రైవేట్ కళాశాలలు స్వచ్ఛందంగా బంధు పాటించగా, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం, విద్యార్థులు హాజర య్యారు. నగరంలో పరిస్థితులను స్వయంగా పర్యవేక్షిం చిన పోలీస్ కమిషనర్ గౌస్ అలాం.సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# డిసెంబర్ 9న ఆర్టీసీ ఉద్యోగుల విలీనం?

**మన దునియా,హైదరాబాద్:జులై 24**



తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులో విలీనం చేసేందుకు సంబంధించిన డిమాండ్ పై కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలోనే తెలపడే సూచనలు కనిపిస్తున్నాయి,ఈ విషయం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమి కం గా ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది, ఈ ప్రక్రియలో భాగంగా ముందుగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి, అనంతరం విలీన ప్రక్రియను పూర్తి చేయాలనే ఆలోచన లో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు చేపట్టిన సమ్మెలో ప్రభుత్వం లో విలీనం సహా 32 డిమాండ్లను ప్రభుత్వం ముందుం చిన సంగతి పాఠకుల కు తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగుల తో సమానంగా జీతభత్యాలు కల్పించాలని, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని కూడా కోరాయి. వీటిలో ఎక్కువశాతం డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసింది. ఇప్పుడు ఎన్నికలు పూర్తి చేసి, విలీన ప్రక్రియను తుది దశకు తీసుకెళ్లడం పైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఎన్నికలు పూర్తయిన తర్వాత విలీనానికి సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసి, డిసెంబరు 9న ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వ విలీనంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం.ఉద్యోగులు కోరిన డిమాండ్ల లో విలీన ప్రక్రియ, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ప్రధానమైనవి. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను నోడల్ అధికారిగా నియమించింది ప్రభుత్వం. దీంతో ఎన్నికల ప్రక్రియకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్లయిందని అధికారులు పేర్కొంటున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా నేడు విద్యాసంస్థలు బంద్

**మన దునియా,హైదరాబాద్:జులై 24**



నీట్ పేపర్ లీకేజీలు పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తో విద్యార్థి సంఘా లు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం విద్యా సంస్థల బంద్ కు పిలుపునిచ్చాయి, దీంతో హైదరాబాద్ తోపాటు వివిధ జిల్లా లోని పాఠశాలలు శుక్రవారం సెలవు ప్రకటించాయి. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఐక్య వేదిక పిలుపు నిచ్చిన సంగతి పాఠకులకు తెలిసిందే ఈ మేరకు ఎస్ఎఫ్ ఐ, ఏఐఎస్ ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్,సహా పలు విద్యార్థి సంఘా లు ఈ బంద్‌కు మద్దతు ప్రకటించా యి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు బంద్‌కు సహకరించాలని సంఘాలు విజ్ఞప్తి చేశాయి.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్.జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ ఎన్ టి ఏ,ను రద్దు చేయాలని డిమాండ్.పరీక్షల నిర్వహణలో జరిగినట్లు ఆరోపణ లు వచ్చిన అక్రమాల పై సమగ్ర విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

# ఇందన్‌పల్లి అటవీ పరిధిలో అక్రమంగా టేకు చెట్ల నరికివేత

**అడవి సంపదను ధ్వంసం చేస్తే చర్యలు తప్పవు. ఎఫ్.ఆర్.ఓ లక్ష్మీనారాయణ**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జూలై 24:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందన్‌పల్లి సౌత్ బీట్--4 పరిధిలో నాలుగు టేకు చెట్లు అక్రమంగా నరికివేతకు గురైనట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. వీటిలో రెండు చెట్లు గాలికి పడిపోయినవి (విండ్‌ఫాల్) కాగా, మరో చెట్టు కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. నరికివేతకు గురైన టేకు చెట్ల విలువ సుమారు రూ.60 వేలుగా అంచనా వేశారు.ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. చెట్లను నరికిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బాధ్యులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఇందన్‌పల్లి ఇన్‌చార్జి రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ జి. లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ ఘటనలో అటవీ శాఖ సిబ్బంది ప్రమేయం ఉన్నట్లు తేలితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అక్రమ ఇసుక, కలప రవాణాను అటవీ శాఖ అడ్డుకుంటున్న సమయంలో కొందరు చిన్న విషయాలను పెద్దవిగా చూపిస్తూ అపోహలు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. అటవీ సంపద పరిరక్షణకు ప్రజలు అటవీ శాఖకు సహకరించాలని కోరారు.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# దుబ్బాక గ్రామంలో మొక్కలు పంపిణీ .



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఉపసర్పంచ్ కోతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు గ్రామాల్లో ప్రధాన గోడల్లో మొక్కలు నాటారు ప్రతి కుటుంబ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు పర్యావరణాలు పరిరక్షణ ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని మొక్కల నాటి వాటిని సంరక్షించడం ద్వారా గ్రామంలో పచ్చదనంతో నింపవచ్చని ఆయన అన్నారు. వర్షాలు కురవాలంటే మొక్కలు నాటాలి ప్రతి గడపగడపకు మొక్కలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి

- అంబాలా జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్ల పంపిణీ




**మన దునియా కమలాపూర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కమలాపూర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోయిని శ్రావణ్ యాదవ్ ఆధ్వర్యంలో అంబాలా గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని బోయిని శ్రావణ్ యాదవ్ ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

# పేపర్ లీక్‌లపై కేంద్రం కఠిన నిర్ణయం.. 10 ఏళ్ల జైలు, రూ.కోటి జరిమానా!

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 24**

పేపర్ లీక్‌లపై కేంద్రం కఠిన నిర్ణయం.. 10 ఏళ్ల జైలు, రూ.కోటి జరిమానా! నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో పోటీ పరీక్షల పేపర్ లీక్‌లను పూర్తిగా అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. ఇందుకోసం అమల్లో ఉన్న చట్టంలో కీలక మార్పులు చేయనున్నట్లు సమాచారం. కొత్త నిబంధనల ప్రకారం పేపర్ లీక్‌కు పాల్పడిన వారికి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.1 కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. పరీక్షల పారదర్శకతను కాపాడడం, విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ మార్పులు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టే అవకాశముంది.




# డీ డీ ఓ పి రజనీ ని సన్మానించిన న్యాయవాదులు





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

ఇటీవల నిజామాబాద్ జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ (డీ డీ ఓ పి). గా ఏం రజనీ నియమితులైన బాధ్యత చేపట్టిన సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భవనంలోని కార్యాలయ కార్యక్రమంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేసి ఘనంగా సన్మానించడం ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదుల పరస్పర సహకారంతో కేసులో సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని అందరి సమన్వయంతో న్యాయ వ్యవస్థ బలోపితం కోసం పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ న్యాయవాదులు బిట్ల రవి పడిగేల వెంకటేశ్వర్ ఆశ నారాయణ మానిక్ రాజ్ పిల్లి శ్రీకాంత్ జయప్రకాశ్ లోహియా ,చుక్క బోట్ల రాజు, రావణ్ రాథోడ్ సాయి తదితరులు పాల్గొన్నారు

# భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు చాగంటి: ఎమ్మెల్యే ధన్‌పాల్







**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

లక్షలాది మందిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు అని అర్బన్? ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ అన్నారు.లక్షలాది మందిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు అని అర్బన్? ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ అన్నారు. ఇందూరు గోసేవ సమితి, సూరన్న అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నగర శివారులోని భూమారెడ్డి ఫంక్షన్ హాల్?లో 'గోమాత వైభవం'పై ప్రవచనం నిర్వహించారు.

**చాగంటికి ఘనస్వాగతం..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్?పాల్ చాగంటి కోటేశ్వర రావుకు ఘనస్వాగతం పలికి సన్మానించి మాట్లాడారు. తన అద్భుతమైన ప్రవచనాలతో రామాయణం, భారతం, భాగవతం వంటి మహా గ్రంథాల్లోని విలువలను సామాన్యులకు సులభంగా అర్థమయ్యేలా చాగంటి వివరిస్తారన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కుటుంబ విలువలు ధర్మం గొప్పతనాన్ని నేటి తరానికి చేరవేయడంలో ఆయన చేస్తున్న సేవ అమూల్యమైందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు చాగంటి చేస్తున్న యజ్ఞం ఎంతో గొప్పదన్నారు. ఇందూరులో గోమాత వైభవంపై ప్రవచనం చెప్పడానికి రావడం ఇక్కడి భక్తుల పూర్వ జన్మ సుకృతం అన్నారు. సనాతన ధర్మంలో గోవుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ముక్కోటి దేవతలను గోవులో చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు గోసేవ సమితి, సూరన్న అయ్యప్ప సేవా బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ అరెస్టు.. ప్రజాస్వామ్యంపై దాడి







**దేశ ప్రజల గొంతు నొక్కే చర్యలను సహించేది లేదు**

**నీట్ అవకతవకలకు ప్రధాని, కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలి**

**కమలాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల భారీ ధర్నా**

**మన దునియా కమలాపూర్**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకుల అరెస్టులు, విద్యార్థుల అరెస్టులు, లాఠీచార్జీలను నిరసిస్తూ కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు నైతిక బాధ్యత నుంచి తప్పించుకోవడం దేశ ప్రజలను అవమానించడమేనని అన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, విద్యార్థులను అరెస్టు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవటం ఝాన్సీ రవీందర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విష్ణుదాస్ వంశీధర్‌రావు, సర్పంచులు వాసాల శ్రీనివాస్, మొండెద్దుల నాగరాజు, ఇనగల రాజు, మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, డాక్టర్ మౌటం కుమార్‌స్వామి, జవ్వాజి కుమారస్వామి, చేరాల రోహిత్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
జులై । శనివారం । 25 । 2026



# డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్ ఛిద్రం!







- మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు
- డ్రగ్స్ మహమ్మారిపై సమష్టి పోరాటం అవసరం
- యువతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- తెలంగాణవాణి దినపత్రిక ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు

**మన దునియా కమలాపూర్**

మత్తు పదార్థాలకు అలవాటుపడి యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కమలాపూర్ సీఐ నవీన్ యాదవ్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలనపై తెలంగాణవాణి దినపత్రిక ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ యాదవ్ మాట్లాడుతూ డ్రగ్స్ యువత జీవితాలను చిదిమేస్తున్నాయని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఎస్సై మధు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువు, లక్ష్యాలపై దృష్టి సారించాలని ప్రముఖ మానసిక నిపుణుడు బైరి నరేష్ సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఓ శేషాద్రి కోరారు. మండలంలో డ్రగ్స్ ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పబ్బు సతీష్ తెలిపారు. మత్తు పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే జీవితం అంత ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటుందని తెలంగాణవాణి దినపత్రిక ఎడిటర్ జెరిపోతుల సంపత్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గుండె బాబు, డిప్యూటీ ఎంఆర్వో సత్యనారాయణ, ఆర్ఐ సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కౌడగాని రాజేష్, టీయూడబ్ల్యూజే (హెచ్-143) అధ్యక్షుడు గాజుల సతీష్, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బాలసాని దేవేందర్, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత, తెలంగాణవాణి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ - - నల్లబెల్లి మండలం




**కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం.**

**మన దునియా,నల్లబెల్లి:జులై 24**

నల్లబెల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ మరియు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ వైఖరికి నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ మాట్లాడుతూ...విద్యార్థులు,యువత భవిష్యత్తుతో రాజకీయ లబ్ధి కోసం చెలగాటమాడడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. నీట్ అంశాన్ని విద్యార్థుల సంక్షేమం కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ దేశవ్యాప్తంగా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ,ప్రజా సమస్యలపై సభలో మాట్లాడకుండా రోడ్లపై నిరసనల పేరుతో రాజకీయ డ్రామాలు చేయడం రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. అదేవిధంగా, కాంగ్రెస్ పాలనలో సుమారు 27 సార్లు వివిధ నియామక, ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. అప్పుడు విద్యార్థుల భవిష్యత్తు గుర్తుకు రాని కాంగ్రెస్ నాయకులు, నేడు నీట్ అంశాన్ని అడ్డుపెట్టుకుని యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశ వ్యతిరేక భావజాలాన్ని ప్రోత్సహించే శక్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ దేశంలో అస్థిరత సృష్టించే కుట్రలకు పాల్పడుతోందని, అలాంటి శక్తులకు మద్దతు ఇవ్వడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. ప్రజలు ఇటువంటి రాజకీయాలను గమనిస్తున్నారని,దేశ ప్రయోజనాల పరిరక్షణలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి,సింగిరెడ్డి యాదగిరి,భూక్యా మైభూ, మండల కార్యదర్శి ఓదెల అశోక్,యువమోర్చా నాయకులు సుధాగాని ప్రమోద్,తిమ్మాపురం శివ,ఓబీసీ మోర్చా నాయకులు ములుక రాజేష్,ఎస్టీ మోర్చా నాయకులు బానోతు వీరన్న,ఎస్టీ మోర్చా నాయకులు జన్ను మధు,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల ఆకస్మిక దాడి -- 8 మంది అరెస్ట్, రూ.5,430 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం

**మన దునియా,భూపాలపల్లి జిల్లా:జులై 24**



భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సీసీఎస్ పోలీసులు కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకాని గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో 8 మంది నిందితులను అరెస్టు చేయగా, వారి వద్ద నుంచి రూ. 5,430 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దాడి జరుగుతున్న సమయంలో మరో ఒక నిందితుడు పరారయ్యాడు. అరెస్టు చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు మరియు ఇతర వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కాటారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. పరారీలో ఉన్న నిందితుడిని గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ, జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచనాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మధ్యమధ్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది. పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి. గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది. గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?



ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎగ్ర పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.



# ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.

- జూలై 27 నుంచి 29 వరకు రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను విజయవంతం చేయాలి.
- ప్రతి విద్యార్థికి ఆగస్టు 30 నాటికి రెండు జతల పాఠశాల యూనిఫాంలు అందించాలి.
- నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి.
- పాఠశాల యూనిఫాంల తయారీలో నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండరాదు.
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**మన దునియా,ములుగు జిల్లా జులై 24**



రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు విస్తృతంగా మళ్లించాలని, అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలను నిర్ణీత గడువులో నాణ్యతతో అందించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ , సెర్ప్ సీఈవో దివ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తో కలిసి పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతి, సీజనల్ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి పంటల వైవిధ్యీకరణ అత్యంత ముఖ్యమైన అజెండా అని అన్నారు. గత ఏడాది ఇదే తేదీ నాటికి రాష్ట్రంలో సుమారు 52 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 14 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి విత్తనం పూర్తైందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 1.39 కోట్ల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు సగం విస్తీర్ణంలో మాత్రమే సాగు పూర్తైందని, మిగిలిన భూముల్లో సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంక్షోభ పరిస్థితులను అవకాశంగా మలుచుకుని భూములను బీడుగా వదిలిపెట్టకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, పంటల వైవిధ్యీకరణలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలను ప్రభుత్వం అభినందిస్తుందని, వారు అమలు చేసిన కార్యాచరణను ఇతర జిల్లాల్లో కూడా అమలు చేస్తామని తెలిపారు. కంది, పెసర, మినుములు, ఇతర పప్పుధాన్యాలు, అలసందలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటివరకు వరి సాగు జరగని సుమారు 38 లక్షల ఎకరాల్లో అధిక భాగాన్ని ప్రత్యామ్నాయ పంటల కిందకు తీసుకురావాలని, భూగర్భ జలాలు క్రమంగా తగ్గుతున్నందున బోరు నీటిపై ఆధారపడిన వరి సాగును నిరుత్సాహపరచాలని ఆదేశించారు. ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. పాఠశాల యూనిఫాంల సరఫరా ప్రభుత్వానికి అత్యంత ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ, నిర్ణీత గడువులో ఈ ప్రక్రియ పూర్తికావాలని అన్నారు. వస్త్రాల సరఫరా, వస్త్రాల కటింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా కుట్టు పనులు, యూనిఫాంల నాణ్యత తదితర ప్రతి దశను జిల్లా, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా యూనిఫాంలను విద్యార్థులకు అందించాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి 2 జత యూనిఫాం తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. యూనిఫాంల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు కుట్టు పనులను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, యూనిఫాంల వస్త్రాల కటింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, దాదాపు 40 శాతం వర్షపాతం లోటు నమోదైందని, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఈ పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలతో ఆరు తడి పంటలు సాగు చేయవచ్చని తెలిపారు. జూలై 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు అన్ని రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ ఆయిల్ పామ్ తోటలు, డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిలో కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేసి రైతులకు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం ఆగస్టులో కొంత వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు అది సరిపోదని, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని వివరించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, యూనిఫాం వస్త్రాలను మండల కేంద్రాలకు సరఫరా చేయనున్నట్లు, గత రెండేళ్ల మాదిరిగా కాకుండా పాఠశాలల వారీగా వస్త్రాల కటింగ్‌ను మండల స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ టైలర్లతో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల కొలతలకు అనుగుణంగా మహిళా టైలర్లు కుట్టు పనులు చేపట్టాలని సూచించారు. కుట్టు పనులు మండల హబ్‌లలో లేదా టైలర్ల ఇళ్ల వద్ద నిర్వహించవచ్చని, ప్రతి మండలంలో అందుబాటులో ఉన్న బటన్ హోల్, బటన్ ఫిక్సింగ్ యంత్రాలను వినియోగించి యూనిఫాంలను పూర్తిచేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిలో మహిళా టైలర్లతో కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని సెర్ప్ సీఈవో సూచించారు. టిడ్కో, మఫత్‌లాల్ సంస్థల ద్వారా వస్త్రాల సరఫరాను రోజువారీగా పర్యవేక్షించాలని, సరఫరాలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే రాష్ట్ర స్థాయికి తెలియజేయాలని ఆదేశించారు. యూనిఫాంల నాణ్యతపై ముఖ్యమంత్రి స్వయంగా విద్యార్థుల నుంచి వాట్సాప్ లింక్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారని, నాణ్యత సరిగా లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. కేజీబీవీ విద్యార్థులకు మొదటి జత యూనిఫాం దాదాపు పూర్తయిందని, రెండో జత పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పోర్టల్‌లో నమోదైన 26 వేల మంది మహిళా టైలర్లకు వెంటనే పనులు కేటాయించాలని, గత రెండు నుంచి మూడు నెలలుగా వారికి శిక్షణ ఇచ్చామని, అవసరమైతే స్థానికంగా అదనపు శిక్షణ కూడా అందించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పాఠశాల యూనిఫాంల కుట్టు పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. యూనిఫాంల వస్త్రాల సరఫరా, కటింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టు పనులు, నాణ్యత పర్యవేక్షణ తదితర ప్రతి దశను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి మినహా ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతు వేదికలు, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రత్యామ్నాయ పంటలపై ప్రచారం నిర్వహించి, రైతులు ఎక్కువ సంఖ్యలో వాటి సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, అదనపు డీఆర్‌డీఓ రవీందర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ బిక్షపతి, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పలనాయుడు, డి డబ్ల్యూ ఓ ప్రేమ లత, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ సునీత, ఏపీడీవో శివకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# రాజస్థాన్ వీడటం పెద్ద రిస్క్.. ధోనీ ఒక్క మాటతో అంతా మారింది: సంజూ శాంసన్



టీమిండియా వికెట్ కీపర్-బ్యాటర్ సంజూ శాంసన్ తన ఐపీఎల్ కెరీర్‌కు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. 11 ఏళ్ల పాటు సుదీర్ఘ అనుబంధం ఉన్న రాజస్థాన్ రాయల్స్‌ను వీడటం ఒక భారీ రిస్క్ అని, అయితే చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడం వల్ల తనలో కొత్త శక్తి పుట్టుకొచ్చిందని అన్నాడు. జియోస్టార్ 'సూపర్ స్టార్స్' కార్యక్రమంలో మాట్లాడుతూ సంజూ ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో తన బంధంపై సంజూ మాట్లాడుతూ.. "రాజస్థాన్ రాయల్స్‌ను వీడటం చాలా పెద్ద రిస్క్. ఒకసారి ఫ్రాంచైజీకి మీ మనసులో మాట చెప్పాక, వెనక్కి వెళ్లే మార్గం ఉండదు. ఈ నిర్ణయం వెనుక రెండు కారణాలున్నాయి. మొదటిది, 2025 సీజనే ఆర్ఆర్‌తో నాకు చివరిదని నేను నిశ్చయించుకున్నా. నా కుటుంబం, నా భార్యతో సుదీర్ఘంగా చర్చించాను. ఇది ఆవేశపూరిత నిర్ణయమా? అని వాళ్లు అడిగారు. కానీ రెండు, మూడు వారాల చర్చల తర్వాత.. ఇదే సరైన సమయమని నిర్ణయించుకున్నా. రెండోది, నాపై నాకు పూర్తి నమ్మకం ఉంది. సున్నా నుంచి మళ్లీ ప్రారంభించడానికి నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను. చెపాక్ లాంటి నెమ్మదైన వికెట్‌పై నా బ్యాటింగ్ శైలి సరిపోదని చాలామంది అన్నారు. కానీ, 'నీకు 30 ఏళ్లు. ఏదో ఒక మార్గం కనుక్కో' అని నాకు నేను చెప్పుకున్నాను. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఏదో సాధించాలనే పట్టుదలతో, కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగాను" అని వివరించాడు. ధోనీ సలహా.. మారిన తలరాత 2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచినప్పటికీ, సీఎస్‌కే తరఫున ఆడిన మొదటి మూడు మ్యాచ్ లలో సంజూ విఫలమయ్యాడు. ఆ సమయంలో జట్టు యాజమాన్యం నుంచి లభించిన మద్దతు, ముఖ్యంగా ఎంఎస్ ధోనీ ఇచ్చిన సలహా తనను ఎలా మార్చిందో సంజూ గుర్తుచేసుకున్నాడు. "టీ20 క్రికెట్‌లో వైఫల్యాలు సహజం. నేను సీఎస్‌కేలో చేరినప్పుడు మొదటి మూడు మ్యాచ్ లలో విఫలమయ్యాను. మేం ఆ మూడు మ్యాచ్ లూ ఓడిపోయాం. ప్రపంచకప్ ఫైనల్ ఆడిన ఫామ్‌ను కొనసాగించలేకపోయాను. అలాంటి స్థితిలో కోచ్, కెప్టెన్, మహీ భాయ్ అందరూ మనవైపే చూస్తారని తెలుసు. అయితే, జట్టు యాజమాన్యం, సహచరుల నుంచి నా పట్ల స్పందనలో ఒక్క శాతం కూడా మార్పు రాలేదు. నాపై వారి నమ్మకం తగ్గలేదు. అది నాకు చాలా బలాన్నిచ్చింది. ప్రాక్టీస్ సెషన్‌లో మహీ భాయ్ నా దగ్గరకు వచ్చి 'బాగున్నావా?' అని అడిగారు. నేను 'ఫైన్ భయ్యా' అన్నాను. కానీ, నా సమాధానంలో 'కానీ, అయితే' లాంటి మాటలు దొర్లాయి. అది గమనించిన ధోనీ, 'అయితే, కానీ అనే ఆలోచనల్లోకి వెళ్లకు. నీకు ఏది ఉత్తమంగా వచ్చో దానిపైనే దృష్టి పెట్టు. అంతా సర్దుకుంటుంది' అని చాలా సింపుల్‌గా చెప్పాడు. అది నాకు పెద్ద పాఠంలా పనిచేసింది. ఆ తర్వాతి మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై సెంచరీ చేశా. అక్కడి నుంచి ఊపందుకున్నా" అని సంజూ తెలిపాడు. కెప్టెన్సీపై ఆసక్తికర వ్యాఖ్యలు రాజస్థాన్ రాయల్స్‌కు ఐదేళ్లు కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, సీఎస్‌కేలో ఆ బాధ్యతలు ఎందుకు కోరుకోలేదో కూడా సంజూ స్పష్టం చేశాడు. "కెప్టెన్సీ అనేది అడిగి తీసుకునేది కాదు. మీరు సరైన వ్యక్తి అని నమ్మి వాళ్లు ఇవ్వాలి. రాజస్థాన్‌లోనూ నేను కెప్టెన్సీ అడగలేదు. కానీ ఇప్పుడు ఆ బాధ్యతను వదిలి, నా ఆటను ఆస్వాదించాలని నిర్ణయించుకున్నా. రుతురాజ్ కెప్టెన్సీలో ఆడటం నాకు ఇష్టమే. అందుకే కెప్టెన్సీ కోసం నేను డిమాండ్ చేయలేదు" అని శాంసన్ పేర్కొన్నాడు. జాతీయ జట్టుకు ఎంపిక కావడంపై మాట్లాడుతూ.. "భారత జట్టుకు నేను అవసరమని భావిస్తే, నన్ను పిలుస్తారు. దానికోసం నేను ఆరెంజ్ క్యాప్ గెలవాల్సిన పనిలేదు. 'భయ్యా, నన్ను సెలెక్ట్ చేయండి' అని నేను అడగను. 'నేను ఇక్కడే ఉన్నాను, మీకు కావాలంటే పిలవండి' అనే రకం నేను" అని తన వైఖరిని స్పష్టం చేశాడు.

# ప్రపంచకప్ ఓటమి తర్వాత మెస్సీ కీలక నిర్ణయం.. అర్జెంటీనా జెర్సీలో ఇక కనిపించడా?

**అంతర్జాతీయ ఫుట్‌బాల్ కెరీర్‌కు ముగింపు పలకనున్న లియోనెల్ మెస్సీ**

**2026 ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత నిర్ణయం తీసుకున్నట్టు కథనాలు**

**మరో ప్రపంచకప్‌లో ఆడే ఆలోచనలో లేనని స్పష్టం చేసినట్టు సమాచారం**

**మెస్సీకి ఘనంగా వీడ్కోలు మ్యాచ్ ఏర్పాటు చేయనున్న అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్**

**కొన్నాళ్లపాటు జట్టుతో కొనసాగి, యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేయనున్న లెజెండ్**

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న లియోనెల్ మెస్సీ తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకడానికి సిద్ధమవుతున్నాడు. 2026 ఫిఫా ప్రపంచకప్ ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓటమి పాలైన తర్వాత తన భవిష్యత్తుపై మౌనం వహించిన మెస్సీ, ఇప్పుడు రిటైర్మెంట్ వైపు మొగ్గు చూపుతున్నట్టు అర్జెంటీనా మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ వార్త ఫుట్‌బాల్ ప్రపంచంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కథనాల ప్రకారం.. మెస్సీ మరో ప్రపంచకప్‌లో ఆడే ఆలోచనలో లేడు. అయితే, జట్టులో యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేస్తూ, సాఫీగా మార్పులు జరిగేందుకు వీలుగా మరికొన్ని నెలల పాటు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. అదే సమయంలో అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏఎఫ్ఏ) మెస్సీకి ఘనంగా వీడ్కోలు పలికేందుకు ఒక ప్రత్యేక, భారీ వీడ్కోలు మ్యాచ్‌ను నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మ్యాచ్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు తమ హీరోకు అద్భుతమైన వీడ్కోలు ఇచ్చే అవకాశం లభిస్తుందని బీన్ స్పోర్ట్స్ తన కథనంలో పేర్కొంది. మెస్సీ అంతర్జాతీయ కెరీర్ అద్భుతమైన మలుపులతో సాగింది. కెరీర్ ఆరంభంలో వరుసగా ఫైనల్స్‌లో ఓటములు ఎదురవడంతో తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాడు. కానీ, పట్టు వదలకుండా అర్జెంటీనా ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన శకానికి నాయకత్వం వహించాడు. ఆయన సారథ్యంలో అర్జెంటీనా 2021 కోపా అమెరికా, 2022 ఫైనలిసిమా, 2022 ఫిఫా ప్రపంచకప్, 2024 కోపా అమెరికా టైటిళ్లను గెలుచుకుంది. 2026 ప్రపంచకప్ మెస్సీకి చివరి టోర్నమెంట్ అవుతుందని అంతా భావించారు. అందుకు తగ్గట్టుగానే 39 ఏళ్ల వయసులో కూడా అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ టోర్నీలో 8 గోల్స్, 4 అసిస్ట్‌లతో రెండవ అత్యధిక స్కోరర్‌గా నిలిచి తన సత్తా చాటాడు. సాధారణంగా చాలా మంది దిగ్గజ ఆటగాళ్లు సోషల్ మీడియా పోస్టులు లేదా చిన్న ప్రెస్ కాన్ఫరెన్స్‌లతో తమ రిటైర్మెంట్‌ను ప్రకటిస్తుంటారు. కానీ, మెస్సీ వీడ్కోలు మాత్రం ఆయన కెరీర్‌కు తగినట్టుగానే ఎంతో అట్టహాసంగా, చిరస్మరణీయంగా ఉండబోతోందని స్పష్టమవుతోంది.



# టీ20 క్రికెట్‌లో మరో ఘనత... క్రిస్ గేల్‌ను దాటేసిన జోస్ బట్లర్

**రెండో అత్యధిక పరుగుల వీరుడిగా రికార్డు**

**'ది హండ్రెడ్' లీగ్‌లో ఈ మైలురాయిని అందుకున్న ఇంగ్లండ్ బ్యాటర్**

**తొలి స్థానంలో కొనసాగుతున్న కీరన్ పొలార్డ్**

**మొత్తం 14,572 పరుగులతో రెండో స్థానంలో బట్లర్**



ఇంగ్లండ్ స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ జోస్ బట్లర్ టీ20 క్రికెట్‌లో మరో ఘనత అందుకున్నాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్‌ను అధిగమించి రెండో స్థానానికి ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న 'ది హండ్రెడ్ 2026' టోర్నమెంట్‌లో బట్లర్ ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. మాంచెస్టర్ సూపర్ జెయింట్స్ తరఫున ఆడుతున్న బట్లర్, లండన్ స్పిరిట్‌తో జరిగిన మ్యాచ్‌లో 16 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో అతడి టీ20 కెరీర్ పరుగులు 487 ఇన్నింగ్స్‌లలో 14,572కు చేరాయి. ఇప్పటివరకు రెండో స్థానంలో ఉన్న క్రిస్ గేల్ (455 ఇన్నింగ్స్‌లలో 14,562 పరుగులు) మూడో స్థానానికి పడిపోయాడు. ఈ జాబితాలో వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ 663 ఇన్నింగ్స్‌లలో 14,803 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో అలెక్స్ హేల్స్ (14,449), డేవిడ్ వార్నర్ (14,284), విరాట్ కోహ్లీ (14,218) వంటి స్టార్ ఆటగాళ్లు ఆ తర్వాత స్థానాల్లో నిలిచాడు. ఇంగ్లండ్‌కు 2022లో టీ20 ప్రపంచకప్ అందించడంతో పాటు, ఐపీఎల్ వంటి ప్రముఖ లీగ్‌లలో నిలకడగా రాణిస్తున్న బట్లర్, ఈ మైలురాయితో తన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిని చేర్చుకున్నాడు.

## కెరీర్ ఆరంభంలో ఇలాంటి ఇన్నింగ్స్‌లు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి: వైభవ్ సూర్యవంశీ

భారత క్రికెట్‌లో వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన ఈ యువ సంచలనం తన అద్భుతమైన బ్యాటింగ్‌తో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. జింబాబ్వేతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో మెరుపు హాఫ్ సెంచరీ సాధించి, అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్, కేవలం 19 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసి తన తొలి అంతర్జాతీయ అర్ధశతకాన్ని నమోదు చేశాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో వైభవ్ సూర్యవంశీ దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డును అధిగమించాడు. 1989లో పాకిస్థాన్‌పై సచిన్ తన 16 ఏళ్ల 213 రోజుల వయసులో టెస్టుల్లో హాఫ్ సెంచరీ సాధించగా, ఇప్పుడు వైభవ్ అంతకంటే తక్కువ వయసులోనే ఈ మైలురాయిని అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో పిన్న వయసులో హాఫ్ సెంచరీ చేసిన రికార్డు గతంలో నేపాల్ ఆటగాడు కుశాల్ మల్లా పేరిట ఉండేది. 2020లో అతను 15 ఏళ్ల 340 రోజుల వయసులో వన్డేల్లో ఈ ఫీట్ సాధించగా, ఇప్పుడు వైభవ్ ఆ రికార్డును బద్దలు కొట్టాడు. మ్యాచ్ అనంతరం 'బీసీసీఐ.టీవీ'తో మాట్లాడుతూ వైభవ్ తన ఆనందాన్ని పంచుకున్నాడు. "కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి ఇన్నింగ్స్‌లు ఆడితే, రాబోయే మ్యాచ్‌లకు ఆత్మవిశ్వాసం బాగా పెరుగుతుంది. ఈ రోజు నేను నా జోన్‌లో ఉన్నట్లు అనిపించింది. నా బలాన్ని నమ్ముకుని ఆడాను. ఈ హాఫ్ సెంచరీని నా కుటుంబానికి, కోచ్‌లకు, నా ప్రయాణంలో కష్టసుఖాల్లో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ అంకితమిస్తున్నాను" అని చెప్పాడు. అర్ధశతకం సాధించాక, వైభవ్ తన రెండు చేతులతో గాల్లో 'ఆ' ఆకారాన్ని ప్రదర్శించాడు. దీని వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ, తన తల్లి 'ఆర్తి' పేరులోని మొదటి అక్షరానికి గుర్తుగా ఆ సెలబ్రేషన్ చేసుకున్నానని స్పష్టం చేశాడు. అలాగే మరో థమ్సప్ సిగ్నల్ గురించి మాట్లాడుతూ.. అది తనకు రింకూ సింగ్ మధ్య జరిగిన సంభాషణకు సంబంధించినదని తెలిపాడు. వైభవ్‌కు హరారే మైదానం బాగా అచ్చొచ్చినట్లుంది. ఈ ఏడాది ఆరంభంలో ఇదే వేదికపై జరిగిన అండర్-19 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులతో అజేయంగా నిలిచి భారత్‌కు ఆరోసారి టైటిల్ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. అంతకుముందు సెమీఫైనల్‌లోనూ ఆఫ్ఘనిస్థాన్‌పై 68 పరుగులు చేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన తన తొలి మూడు టీ20 మ్యాచ్‌లలో 14, 13, 15 పరుగులకే ఔటైన వైభవ్, ఈ హాఫ్ సెంచరీతో తిరిగి ఫామ్‌లోకి రావడం విశేషం. "ఇక్కడి వాతావరణం నాకు నచ్చుతుందని చెప్పొచ్చు. కొన్ని మైదానాల్లో పరుగులు చేయడం మనకు బాగా ఇష్టం. బహుశా ఇది అలాంటిదే కావచ్చు. కానీ, నేను దీన్ని తేలికగా తీసుకోవడం లేదు. జట్టు కోసం నా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాను" అని వైభవ్ అన్నాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## వారణాసి' టైటిల్ వివాదానికి ఫుల్ స్టాప్.. కుదిరిన సయోధ్య



**మహేశ్-రాజమౌళి సినిమాకు 'వారణాసి' టైటిల్ ఖరారు**

**టైటిల్‌పై హక్కులను స్వచ్ఛందంగా వదులుకున్న దర్శకుడు సుబ్బారెడ్డి**

**అభిమాన నటుడు, దర్శకుడి కోసమే ఈ నిర్ణయమని సుబ్బారెడ్డి వెల్లడి**

**2027 ఏప్రిల్ 7న సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు**

సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించి ఒక కీలక అడ్డంకి తొలగిపోయింది. ఈ సినిమా కోసం పరిశీలిస్తున్న 'వారణాసి' టైటిల్‌పై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ టైటిల్‌ను గతంలోనే తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో రిజిస్టర్ చేయించుకున్న దర్శకుడు సుబ్బారెడ్డి, చిత్ర యూనిట్ కోరిక మేరకు దానిని స్వచ్ఛందంగా వదులుకున్నారు.వివరాల్లోకి వెళ్తే, మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్ కోసం 'వారణాసి' అనే టైటిల్‌ను ఖరారు చేయాలని భావించినప్పటికీ, అది అప్పటికే సుబ్బారెడ్డి పేరు మీద నమోదై ఉంది. అయితే, ఈ భారీ చిత్రం పట్ల తనకున్న అభిమానంతో ఆయన ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా టైటిల్ హక్కులను వదులుకుంటున్నట్లు ప్రకటించారు. తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం మాజీ అధ్యక్షుడు వీరశంకర్, నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి. ప్రసన్న కుమార్ సమక్షంలో ఆయన ఈ నిర్ణయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. "నా అభిమాన నటుడు మహేశ్ బాబు, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన దర్శకుడు రాజమౌళి కలయికలో వస్తున్న చిత్రానికి టైటిల్ ఇచ్చే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలిపారు. ఆయన ఉదారత పట్ల చిత్ర పరిశ్రమలో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కె.ఎల్. నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.


## ఏఐజీ ఆసుపత్రిలో బాలకృష్ణ.. సర్జరీ సక్సెస్

**షూటింగ్ సమయంలో గాయపడటంతో అవసరమైన సర్జరీ**

**మూడు గంటల పాటు కొనసాగిన శస్త్రచికిత్స**

**ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని తెలిపిన వైద్యులు**

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మోకాలికి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో వైద్యులు ఆయనకు సుమారు మూడు గంటల పాటు ఈ ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.కొన్ని రోజుల క్రితం ఒక సినిమా షూటింగ్ సమయంలో బాలకృష్ణ ఎడమ మోకాలికి గాయమైంది. దీంతో ఆ ప్రాంతంలో రక్తం గడ్డకట్టి, వాపు వచ్చింది. వైద్య పరీక్షలు నిర్వహించగా, మోకాలి కండరాల్లో చీలిక ఏర్పడినట్లు తేలింది. ఈ నేపథ్యంలో వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేయాలని సూచించారు.దీంతో గురువారం ఆయన ఆసుపత్రిలో చేరగా, వైద్య బృందం విజయవంతంగా సర్జరీ పూర్తి చేసింది. ఈ వార్త తెలియడంతో ఆయన అభిమానులు, సినీ ప్రముఖులు బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఆయన పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని సోషల్ మీడియా వేదికగా సందేశాలు పంపుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.




# రామాయణంలో సీతగా సాయి పల్లవి.. బుల్లితెర సీత దీపిక చిఖాలియా స్పందన

**నితేశ్ తివారీ రామాయణంలో సీత పాత్ర పాత్ర పోషిస్తున్న సాయి పల్లవి**

**సాయి పల్లవి అద్భుతమైన నటి అన్న దీపిక చిఖలియా**

**రణబీర్ కపూర్ కూడా అద్భుత నటుడు అని కితాబు**

నితేశ్ తివారీ రామాయణం చిత్రంలో టాలీవుడ్ నటి సాయి పల్లవి సీత పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రామానంద్ సాగర్ బుల్లితెర రామాయణంలో సీత పాత్రలో అమరిన దీపిక చిఖాలియా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."రణబీర్ కపూర్, సాయి పల్లవి ఇద్దరూ చాలా మంచి నటులు. సాయి పల్లవి పని చూశాను. ఆమె అద్భుతమైన నటి. రణబీర్ కూడా అద్భుత నటుడు. ఇద్దరూ తమ పాత్రలను అందంగా చూపిస్తారని నాకు నమ్మకం ఉంది" అని దీపిక చిఖలియా అన్నారు. దీపిక చిఖాలియా 1987లో రామానంద్ సాగర్ టీవీ 'రామాయణం'లో సీత పాత్రలో నటించి భారతీయుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ రామాయణం పార్ట్-1 దీపావళి సందర్భంగా విడుదల కానుంది. ఈ చిత్రం భారీ బడ్జెట్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. దీపిక చిఖలియా వ్యాఖ్యలు సాయి పల్లవి అభిమానుల్లో ఉత్సాహం నింపాయి.







## కంబోడియాపై తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఏంజెలీనా జోలీ

హాలీవుడ్ ప్రముఖ నటి, మానవతావాది ఏంజెలీనా జోలీ కంబోడియా-సరిహద్దు ఘర్షణకు ఏడాది పూర్తైన సందర్భంగా భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. తన దత్తపుత్రుడు మాడాక్స్ జన్మించిన దేశమైన కంబోడియా తనకు, తన కుటుంబానికి ఎప్పటికీ ప్రత్యేకమని తెలిపారు.ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె చేసిన పోస్టులో, "ఏడాది క్రితం కంబోడియా సరిహద్దు ప్రాంతంలో ఘర్షణలు చెలరేగి వేలాది మంది ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ఇప్పటికీ దాదాపు 30 వేల మంది తమ ఇళ్లకు తిరిగి వెళ్లలేక అంతర్గత నిరాశ్రయులుగా జీవిస్తున్నారు" అని పేర్కొన్నారు.కంబోడియాతో తమ కుటుంబానికి రెండు దశాబ్దాలకుపైగా అనుబంధం ఉందని, అక్కడే తమ ఇల్లు ఉందని జోలీ వెల్లడించారు. స్థానిక బృందంతో కలిసి ప్రకృతి పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తమ మాడాక్స్ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయం కూడా ఇటీవల ఘర్షణలు జరిగిన సరిహద్దు ప్రాంతంలోనే ఉందని చెప్పారు.ఘర్షణలు ప్రారంభమైన సమయంలో తమ సంస్థ సిబ్బంది, వారి కుటుంబాలను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చిందని, శాంతియుత ప్రాంతాలు ఎంత వేగంగా ఘర్షణలకు కేంద్రంగా మారతాయో ఈ ఘటన మరోసారి గుర్తు చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."కంబోడియా, అక్కడి ప్రజల ఆత్మస్థైర్యం, ఆప్యాయత నాకు ఎంతో ఇష్టం. ప్రస్తుతం మా కార్యక్రమాలు తిరిగి ప్రారంభమైనప్పటికీ, ఇంకా స్వగ్రామాలకు చేరుకోలేక ఎదురుచూస్తున్న ప్రతి కుటుంబం పట్ల నా మనసు ఉంది" అని జోలీ పేర్కొన్నారు.ఏంజెలీనా జోలీ ఆస్కార్, టోనీ, గోల్డెన్ గ్లోబ్ సహా పలు అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు. నటిగా మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ, విద్య, మహిళల హక్కులు, శరణార్థుల సంక్షేమం వంటి అంశాల్లో కూడా విశేష సేవలందిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి శరణార్థుల ఉన్నత కమిషనర్‌కు ప్రత్యేక దూతగా పనిచేసిన ఆమె, ప్రపంచవ్యాప్తంగా శరణార్థుల శిబిరాలు, యుద్ధ ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తూ మానవతా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com